AP 4PG 29 04 2025 TUESDAY qxp_Layout 1 29-04-2025 06:36 AM Page 2



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము ఏర్పాటుకై వినతి




యాడికి, ఏప్రిల్ 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం అనుమతి ఇవ్వాలని మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ కాలనీవాసులు యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం పక్కన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం అనుమతి ఇవ్వవలసిందిగా తాసిల్దార్ వారిని కోరామని, గతంలో గ్రామ పంచాయతీ నందు తీర్మానం కూడా తీసుకున్నామని కావున మాపై దయవుంచి విగ్రహ నిర్మాణ ఏర్పాటు కొరకు స్థలం అనుమతి ఇవ్వవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి గ్రామ సర్పంచ్ పండు అనురాధ, పండు శ్రీరాములు, గండికోట లక్ష్మణ్, నరసింహులు, సుబ్బరాయుడు, రంగనాయకులు, శ్రీనివాసులు, కుళ్లాయప్ప, ఆనంద్, రామాంజి, తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి




యాడికి, ఏప్రిల్ 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి మధుసూదన్ తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న గ్రంథాలయములో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు ఆంజనేయులు, జయరాం, చంద్రశేఖర్,కొత్త రాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులలో తెలుగు భాషాభివృద్ధి, విలువలను పెంపొందించేందుకు కథలు చదవడం రాయడం మొదలైన అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు

## పురుగుల మందుతో తహసిల్దార్ ఎదుట నిరసన



యాడికి, ఏప్రిల్ 28 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన రమేష్ తన స్థలంలో మరుగుదొడ్డి నిర్మిస్తుంటే పక్కింటి వారు అడ్డుపడుతున్నారని ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకపోవడంతో సోమవారం తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఎదుట బాధితుడు రమేష్ పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలని లేకుంటే పురుగుల మందు తాగుతానని అధికారుల ముందు వాపోయారు. తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విచారించి బాధితునికి న్యాయం చేస్తామన్నారు

## వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జెల్లీ గోపి యాదవ్



శింగనమల, ఏప్రిల్ 28 (అనంత ప్రభ)

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు మేరకు వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమితంలైన

అనంతపురం జిల్లా శి%శీ%గనమల నియోజవర్గం శి%శీ%గనమల మండలం కేంద్రానికి చెందిన జెల్లీ గోపి యాదవ్ వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమితులైన సందర్భంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ శి%శీ%గనమల నియోజకవర్గం వైసీపీ ముఖ్య నాయకులకు, మరియు నాయకులు కార్యకర్తలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకం ఉంచి నియమించినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి , అనంతపురం జిల్లా మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ కి నియోజవర్గం సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, శి%శీ%గనమల తరిమెల వంశి గోకుల్ రెడ్డి వారందరికీ జెల్లీ గోపి యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు

## రాప్తాడుకు జేబీఎన్, "అనంతప్రభ " న్యూస్ రిపోర్టర్ గా బి.శ్రీలేఖ



రాప్తాడు, ఏప్రిల్ 28 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలం జేబీఎన్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు " అనంతప్రభ " తెలుగు దినపత్రిక న్యూస్ రిపోర్టర్ గా బి. శ్రీలేఖ సోమవారం రోజున " అనంత ప్రభ "పత్రిక సంస్థ నందు బాధ్యతలు స్వీకరించారు. ఈమె మహిళా సంఘలతో పూర్తిస్థాయిలో పనిచేసిన అనుభవం మహిళా సంఘాల పట్ల చురుకుగా పనిచేసే తత్వం మరియు సమాజంలో నిత్యం ఏదో ఒక మూలన జరుగుతున్న సమస్యల పట్ల అవగాహన, నిజాలను నిర్భయంగా రాయగల రిపోర్ట గా , పత్రిక ద్వారా తన వంతు ప్రజలకు సేవలను అందించాలని ప్రజలకు ఎప్పటికప్పుడు పత్రిక సేవతో పాటు సమాజానికి సమాచారాన్ని అందించాలని సంకల్పంతో పత్రికా రంగంలో చేరినట్లు ఆమె పత్రిక ద్వారా సమాజానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాల జేబీఎన్ న్యూస్ జిల్లా స్టాపర్ త్యాగరాజు పులి, రాప్తాడు నియోజకవర్గం జేబీఎన్, అనంతప్రభ తెలుగు దినపత్రిక ఇన్చార్జ్ గుజ్జుల. ఆదినారాయణ, సోమవారం రోజున బి. శ్రీలేఖ కు రాప్తాడు జేబీఎన్, అనంత ప్రభ దినపత్రిక న్యూస్ రిపోర్టరు సంస్థ ఛానల్ యొక్క ఐడి కార్డును అందజేశారు.

## మైనర్ బాలిక అదృశ్యం?!

- ఫోక్సో చట్టం నమోదు చేయాలి.
- అపహరణ, చీటింగ్ కేసు నమోదు చేయాలి,
- నిద్ర మత్తులో అధికార యంత్రాంగం.
- బాలికను అప్పగించకపోతే ఆత్మహత్య శరణ్యం.



ఉరవకొండ, ఏప్రిల్ 28 (అనంతప్రభ)

విడపనకల్లు మండల పరిధిలోని వేల్పుమడుగు గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక అదృశ్యమైంది. అభం శుభం తెలియని ఆ మైనర్ బాలికను నమ్మించి ఓ వ్యక్తి మోసగించాడు. ఈ వివరాలు ఇలా ఉన్నాయి.

వేల్పుమడుగు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ తిరుమలేశు, అదే గ్రామానికి చెందిన పట్టుమని 15 ఏళ్లు లేని మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి లొంగదీసుకున్నారు. కాగా తిరుమలేష్ కు వివాహం అయింది ఇద్దరు సంతానం. ఈ నేపథ్యంలో ఆటో తిరుమలేశు గ్రామానికి చెందిన మైనర్ బాలికను లొంగ దీసుకున్నారు. ఒక నెల క్రితం అమ్మాయిని తిరుమలేష్ బలవంతంగా మోటార్ సైకిల్ మీద లాక్కెళ్ళాడు. ఇద్దరూ మహిళలను తోసి బైక్ మీద అపహరించి లాక్ కెళ్లాడు. పోలీసుల దృష్టికి బాధితురాలు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు స్పందించి ఆటో తిరుమలేశు, మైనర్ బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వేరువేరుగా ఉండాలని మైనర్లతో వివాహం చట్ట విరుద్ధమని తెలిపారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కొందరు సమక్షంలో మైనర్ తీరీ బాలికకు వివాహ0 జరిగేంతవరకు గ్రామంలోకి రాకూడదని ఆంక్షలు విధించారు అయినప్పటికీ నెల క్రితం ఆటో తిరుమలేశు ద్విచక్ర వాహనంలో వచ్చి మైనర్ బాలికను బలవంతంగా ఎత్తుకెళ్లారు. అడ్డొచ్చిన ఇద్దరు మహిళలను తోసేశారు. బాధితుల తల్లిదండ్రులు, తమ కూతురిని తమకు అప్పగించి తమ కూతురిని ఎత్తుకెళ్లిన ఆటో తిరుమలేసు పై చీటింగ్ కేసు, అపహరణ కేసు, నమోదు చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుల తల్లిదండ్రులు జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు. పోలీసులు స్పందించకపోతే మైనర్ బాలిక తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. తప్పు చేసిన ఆటో తిరుమలేష్ పై పోక్సో చట్టం కేసు నమోదు చేయాలని కోరుతున్నారు

## ఆర్.డి.టి సంస్థ మనుగడపై రౌండ్ టేబుల్ సమావేశం




అనంతపురం, ఏప్రిల్ 28 (అనంతప్రభ)

స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి సమావేశ మందిరం నందు ఆర్.డి.టి సంస్థ మనుగడపై రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ విన్సెంట్ ఫాథర్ గారు పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత సాధించాలని, గ్రామీణ ప్రాంతాలలో కనీస వసతులైన గృహ నిర్మాణం, ఆరోగ్య రక్షణకై ఆసుపత్రులు, పిల్లలకి విద్య అందిస్తూ, జిల్లాలోని గ్రామాలలో పలు క్రీడలలో దాగిన ప్రతిభను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయిలో, అధునాతన సదుపాయాలతోవారికీ శిక్షణ కల్పించి, ప్రోత్సహించారు, వారి తదనంతరం వారి కుటుంబం మొత్తం అనంతపురము జిల్లా అభివృద్ధిలో ముందున్నారు. అలాంటి ఆర్.డి.టి మనుగడ పారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద విదేశాల నుండి వస్తున్న నిధులకు గాను యఫ్.సి.ఆర్.ఎ ని రెన్యువల్ చేయనందువల్ల, సంస్థ ద్వారా విద్య, వైద్యం, మంచి నీటి పథకాల నిర్వహణ కష్టతరం అవుతుందని, దీని ద్వారా జిల్లా అభివృద్ధికి ఆటంకం అని తెలియజేశారు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాలో ఆర్.డి.టి సంస్థ చేసిన సేవలు గుర్తుపెట్టుకుని, యఫ్.సి.ఆర్.ఎ రూల్స్ సడలించి ఆర్.డి.టి సంస్థను, అనంతపురము జిల్లాను కాపాడాలని, ఇందుకు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి ప్రజా అభిప్రాయ సేకరణ చేసి, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వాలకు అందజేస్తామని తెలుపుతూ, పార్టీలకు అతీతంగా జిల్లాలోని అందరు ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆర్.డి.టి సంస్థకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపురం, అనంతపురము పార్లమెంట్ సభ్యులు, ఉరవకొండ నియోజక వర్గం మాజీ శాసన సభ సభ్యులు, అనంతపురము, కంబదూరు జడ్.పి.టి.సి సభ్యులు, సి.పి.ఐ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఇతర పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుల సంఘ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

## కార్పొరేటర్ స్కూళ్ళకు దీటుగా కేజీబీవీ ప్రతిభ, ఎంపీపీ. హేమలత




ఆత్మకూరు, ఏప్రిల్ 28 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల నందు ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కార్పొరేట్ స్కూలుకు దీటుగా ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పదవ పబ్లిక్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన కేజీబీవీ విద్యార్థినిలను మండల ఎంపీపీ సుబ్బర హేమలత అభినందించారు.2024-2025 విద్యా సంవత్సరానికి పదో తరగతి లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన కేజీబీవీ విద్యార్థినిలకు సోమవారం రోజున మండల విద్యా కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ హేమలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదోతరగతి ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన విద్యార్థినిలను ఆమె ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సామాన్య రైతు కూతురు అయిన భార్గవి ప్రభుత్వ స్కూల్లో చదువుకుని 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి మొదటిస్థానంలో నిలిచి పి. భార్గవి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని ఆమె కొనియాడారు. అలాగే మిగతా ఐదుగురు షామీహా 565, బాబా ఫక్రుద్దిన్ 559, శ్రీలిఖిత 557, షాహిర్ 554 మార్కులు సాధించిన వీరంతా కూడా సామాన్య కుటుంబాలకు చెందిన వారే కావడం గర్వంగా ఉందన్నారు. భవిష్యతులో మరింత రాణించి తల్లితండ్రులకు, మండలానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ కోరారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మనాయక్, ఎంపీడీఓ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన ఈ విద్యార్థులు ఇన్ని మార్కులు సాధించడం అంటే సామాన్య విషయం కాదని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంఈవో నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఇన్ని మార్కులు సాధించడం వెనుక విద్య గురువుల యొక్క (ఉపాధ్యాయుల) కృషి ఎంతో ఉందని వారి కష్టం వృథా కాకుండా ఐదుగురు విద్యార్థులు 550 పైచిలుకు మార్కులు సాధించడం సంతోషంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి విద్యార్థి విద్యార్థినిలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మీ నాయక్, ఎంఈఓ నరసింహారెడ్డి, కేజీబీవీ ఎస్ఓ లీమారోస్, ఎమ్మార్వోకార్యాలయ సిబ్బంది, విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఆర్డిటి సంస్థ పై విధించిన ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించాలి




యాడికి, ఏప్రిల్ 28 (అనంత ప్రభ)

ఆర్డిటి సంస్థ పై విధించిన ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించాలని యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి యాడికి మండల టిడిపి మరియు జనసేన నాయకులు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ 1969 సంవత్సరంలో విన్సెంట్ ఫెర్రర్ అన్ని ఫెర్రర్ దంపతులుచే అనంతపురం జిల్లాలో స్థాపించబడినదని, ఈ ట్రస్టు ద్వారా నాటినుండి నేటి వరకు పేదరిక నిర్మూలన కోసం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం విద్య వైద్యము మొదలైన వాటికోసం నిరంతరం శ్రమించిన మహోన్నతుడు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ అని, ఆర్డిటి సంస్థ జిల్లాలోని బత్తలపల్లి కళ్యాణదుర్గం కనేకల్ క్రాసింగ్ లలో ఆస్పత్రుల ద్వారా పేదలకు వైద్య సేవలు అందించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులకు విద్యా బోధన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని, ఇలాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఫారెన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్టును నిలిపివేయడం చాలా బాధాకరమని, ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్, కోడూరు నీలకంఠారెడ్డి, తాంద్ర విక్రమ్, వసంతం రామాంజనేయులు, నాగమునిరెడ్డి, హాజీ పీరా, సెల్ పాయింట్ చాంద్ బాషా, బద్దెల రాముడు, ఆదిశేషయ్య, మహమ్మద్ రఫీ, టి వెంకటేష్, వంకం నాగరాజు, అరుణ, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వైయస్సార్సీపి జిల్లా యువజన విభాగం సెక్రటరీగా అరవకూరు దేవా...!



కూడేరు, ఏప్రిల్ 28 (అనంత ప్రభ)

కూడేరు మండలం వైస్ ఎంపీపీ అరవకూరు దేవాంజనేయులు వైయస్సార్సీపి జిల్లా యువజన విభాగం సెక్రెటరీగా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించినట్లు వైస్ ఎంపీపీ దేవా విలేకరులకు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ జిల్లా యువజన విభాగం సెక్రెటరీగా నన్ను ఎన్నిక చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి, వైయస్సార్సీపి రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డికి, వైయస్సార్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు

## కూడేరు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు నిర్వహించిన రాధా రాణి



కూడేరు, ఏప్రిల్ 28 (అనంతప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు సోమవారం గ్రంథాలయ అధికారిని రాధా రాణి,ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం లాగానే ఇలాంటి సమ్మర్ క్యాంపులు గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతున్నదని, ఈ సమ్మర్ క్యాంపు వలనచాలా మంది విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగకరమని తెలియజేశారు.ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ గ్రంథాలయాల పట్ల చాలా శ్రద్ధ వహిస్తున్నారని అలాగే రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కూడా రాష్ట్రంలోని గ్రంథాలయల పట్ల చాలా శ్రద్ధ వహిస్తున్నారని తెలియజేశారు

## నా కుమార్తె వివాహానికి రండి ఎమ్మెల్యే అమిలినేని



అనంతపురం, ఏప్రిల్ 28 (అనంతప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రంలో మే నెల 16న నా కుమార్తె శ్రీ చరిత, ముత్తినేని రాజగోపాల్ కుమారుడు రాహుల్ ఆదిత్యల వివాహం జరగనుంది.. కావున మండలంలో ఉన్న కూటమి నాయకులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి వదువరులను ఆశీర్వదించాలని కోరారు.. ప్రతి ఇంటికి వచ్చి నేను స్వయంగా ఆహ్వానించాల్సి ఉన్న సమయాభావ రీత్యా నా కుటుంబ సభ్యుల చేత పెళ్లి పత్రికలు అందించానని తప్పకుండా అన్యదా బావించకుండా పెళ్ళికి రావాలని టీడీపీ సీనియర్ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు కోరారు...

## శ్రీ కృష్ణ దేవరాయయూనివర్సిటీ కి రిటైర్డ్ ఆచార్య.సుధాకర్ బాబు దాద్రుత్వం.



అనంతపురం, ఏప్రిల్ 28 (అనంతప్రభ)

అనంతపురం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించబోయే మెగా టీచర్స్ ఉద్యోగాల పరీక్షల కు సంబందించి యస్ కె యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయంకు విలువైన పుస్తకాలను వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబు సమర్పించారు. దాదాపు 16,000 రూపాయలు విలువచేసే పుస్తకాలను వర్సిటీ వీసీ ఆచార్య అనిత, రెక్టార్ ఆచార్య వెంకటనాయుడు, రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ బాబు, లైబ్రరీ ప్రొఫెసర్ రవీంద్ర, లైబ్రరీ అధికారులు రామ సుబ్బయ్య..గౌడ్ తదితరులు సమక్షంలో సోమవారం వీసీ ఛాంబర్లో ఆచార్య సుధాకర్ బాబు కాంపిటీటివ్ సెల్ కు సమర్పించారు. వీసీ మరియు ఇతర అధికారులు ఆచార్య సుధాకర్ బాబు దాతృత్వాన్ని అభినందించారు.

## పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికలు విడుదల.



ఉరవకొండ, ఏప్రిల్ 28 (అనంత ప్రభ)

జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నోహోబిలం లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికలు సోమవారం ఈవోసాకే రమేష్ బాబు ఆధ్వర్యంలో విడుదల చేశారు. మే నెల 9వ తేదీ నుంచి 20 తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్ర, కర్ణాటక ,తెలంగాణ రాష్ట్రాలకు కూడా ఆహ్వాన పత్రికలనుబస్సులకు ప్రతి వాహనానికి అంటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభాస్కర్, మాజీ ఎంపీపీ సుంకరత్నమ్మ, వార్డ్ మెంబర్ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రాంబాబు, మాజీ సర్పంచ్ గోవిందు, టిడిపి నాయకులు రామకృష్ణ, సూర్యనారాయణ, నారాయణస్వామి, వరప్రసాద్, అర్చకులు ద్వారకనాథ శాస్త్రి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు